# ఆత్మసౌందర్యం

చందు సోంబాబు

ళ్ళిద్దరూ బయటకెళ్ళటానికి రెడీ అవుతున్నారు. నాకు చెడ్డచిరాకేసింది.

ఆవిడ అపురూపంగా వుంటుంది బరాతి బొమ్మలా నాజుగ్గానూ, నలంగానూ వుంటుంది. ఓసారి ఆమె చూస్తే చూపు తిప్పుకోవడం ఎంత మో నాకు బాగా తెలుసు నిజం హ్పాలంటే ఆవిడ అంద చందాలని ఃసి తట్టుకోలేక చిత్రవధకి గురైతున్న అభాగ్యుడిని నేను.

అతను నల్లగా వుంటాడు చూడగానే రణం లేకుండా జుగుప్స కలిగేలా ంటాడు. జుగుప్సనే పదం గురించి న్నానే కానీ నాకతన్ని చూసేక అదెలా ంటుందో ఆలోచించకుండానే తెలిసింది.

పెళ్ళిళ్లు దైవనిర్ణయాలు అన్న సూక్తి జమనిపిస్తుంది. లేకపోతే వాళ్ళిద్దరూ ర్యాభర్తలు కావడానికి నేను ససేమిరా ప్పుకోను. ఏ రాజభవనంలోనే అపు ాపంగా వుండదగ్గ లావణ్యవతి ఆవిడ.

ఆమె పేరు చంద్ర. అతను బసవ జు.

చంద్రని చూసినప్పుడల్లా నామనసు లితో నిండిపోతుంది. హృదయం ృందిస్తుంది. చంద్ర ఈ బసవరాజుగాడి ాలిట పడిపోయిందే అన్న దిగులు నాకు ోజు రోజుకీ ఎక్కువైపోతోంది.

అందమైన ఆడది అందమైన మగాడినే కోరుకోవాలి. అది రూలు. వాళ్ళమధ్య సంసార జీవితం ఎలా సాగుతుందో చూడాలన్న ఉబలాటం నాకీ మధ్య ఎక్కువైపోతోంది.

ఒంటిపై నించి జారిపోతోన్న షిఫాన్ చీర పవిటని అందంగా సర్దుకొని మోటర్ సైకిలెక్కి కూర్చుంది చంద్ర.

వాళ్ళుంటున్న ఇంట్లోనే నేనూ ఒక గదిలో అద్దెకుండి చదువుకుంటున్నాను. పరీక్షలు దగ్గర పడుతున్నా చంద్రని గురించిన ఆలోచనలు నన్ను తింటున్నాయి. అయాం గిల్టీ. చంద్ర నా మనస్సులో నిండిపోయింది.

నేను అందగాణ్ని. రచయితని కాలేజీలో చాలామంది అమ్మాయిలు నన్ను లైక్ చేస్తారు.

నాక్లాస్‌మేట్ సుమిత్ర నేనంటే పడి ఛస్తుంది. లవ్వుత్తరాలు ధంచి రాస్తుంది

కానీ సుమిత్ర మనస్తత్వం గురించి నాకు బాగా తెలుసు. నాకంటే మెరుగ్గా వున్న వాడు కనపడితే వాడివెంట పడుతుంది. హైస్కూలు చదివేటప్పుడే సుమిత్ర ప్రేమాయణం ప్రారంభించిందని విన్నాను. ఎం. ఎల్. ఏ గారబ్బాయి సూరిగాడిని ప్రేమించానని చెప్పి వాణ్ని ఇంటి చుట్టూతా తిప్పుకొంది. ఆఖరికి నువ్వు



పొట్టిగా వుంటావు. సారీ అందిట. కనక రేపటి రోజున మరో పోట
గాడు కంటికి నదరుగా కనబడితే 'సారీ రాంబాబుగారూ, మీరు మ
పొడుగ్గా వుంటారు, అని నా చేతిలోనూ చిడతలు' పెట్టగల ది
సుమిత్ర. అందుకే నేను సుమిత్రని పట్టించుకోలేదు.

చంద్రతో నాకీమధ్యనే మాటలు కలిపినయి.

నన్ను మొదటిసారి పిలవడమే ఏకవచనంతో పిలిచింది. అదీ ఒకందుక
మంచిదే అనుకున్నాను.

చంద్రకి మొగుడంటే చాలా ఇష్టం
ట్టు మాట్లాడేది. అతనింటి కొచ్చేవేళ
వుతోన్న కొద్దీ ఆత్రుత ఎక్కువైపో
దానిలా కనబడుతుంది. చంద్ర నటి
దని నా అనుమానం.

ఓ రోజున చంద్ర అంది.

"వారొచ్చే టైం అయింది. నువ్వు
డా రా, కాఫీ ఇస్తాను" అని.

నాకు ఐరావతం ఎక్కినంత సంబరం
గి వెంటనే వెళ్ళాను.

ఈజీ చైర్లో కూర్చున్నానే కానీ నా
సంతా అదోలా అల్లకల్లోలంగా వుంది.
ం అయిదు దాటింది బసవరాజొచ్చే
ం దగ్గర పడుతోంది. అతను రాకుండా
ంటే బాగుండని వుంది నాకు.

"ఏమిటాలోచన?" అంటూ కాఫీకప్పు
ందించింది చంద్ర.

"ఏంలేదు" అంటూనే కప్పు అందు
న్నాను.

నా ఎదురుగా కూర్చుంది చంద్ర.

నా కనిపించింది 'చంద్ర దురదృష్ట
ంతురాలు, నాలాంటి వాడికి భార్యగా
ండవలసిన ఈ మనిషి ఎలుగ్గొడ్డుగాడి
రమైంది. ఐపిటీ యూ చంద్ర' అని.

"పగలంతా తెగ బోరుకొట్టేస్తోంది.
వ్వు రాసిన కథలుంటే ఇవ్వు. చదివి
స్తాను." అంది చంద్ర. "అలాగే,"
న్నాను.

అంతలో ఫోన్ రింగయింది. చంద్ర
త్రంగా రిసీవర్ అందుకుంది. ఏం
మాట్లాడిందో ఎవరితో మాట్లాడిందోగాని
ముహం అదోలా అయిపోయింది.
చంద్ర నిరుత్సాహంగా అంది.

"ఈ మనిషెప్పుడూ ఇంతే! ఏదన్నా
ప్రోగ్రాం పెట్టుకున్నప్పుడే ఇలాచేస్తారు."

"ఏమైంది?"

"ఏదో మిషనరీ చెడిందట. రావడానికి
ఆలస్యం అవుతుందని ఫోన్ చేశారు "

బసవరాజు ఏదో ప్రైవేటు కంపెనీలో
ఇంజనీరుగా చేస్తున్నాడు. ఆ రాత్రి చంద్ర
కోపమొచ్చి అతనిపైన విరుచుకు పడు
తుందని, మాటామాటా పెరిగి దెబ్బలాడు
కుంటారనీ చాలా ఆనందపడ్డాను.

బసవరాజు తొమ్మిది దాటుతుండగా
వొచ్చాడు. కానీ నేనాశించినట్టేమీ జరక్క
పోవడంతో నాకు వళ్ళు మండిపోయింది.
వాళ్ళిద్దరిమధ్య ఏదో పెటకం పెట్టేసి
ఇద్దర్నీ విడదీసేయాలన్నంత కోరిక పెరిగి
పోతోంది.

"అలసిపోయొచ్చారు.ముందు స్నానం
చెయ్యండి." అంటోంది చంద్ర. వీడి
శార్థం అనుకున్నాను. మరోగంట తర్వాత
ఇద్దరూ డాబాపైకి వెళ్ళడం చూశాను.

నాకు పిచ్చిపట్టేలా వుంది. ఆకాశంలో
చంద్రుడు వెన్నెల్ని భూమ్మీద పరిచేసి
నాలాంటి అభాగ్యుల్ని చావకొడుతున్నాడు.
డాబామీద వాళ్ళేంచేస్తున్నారో చూడాలన్న
కోరికతో మెల్లగా మెట్లెక్కాను. నాకు
వళ్ళు వేడెక్కిపోయింది.


మెత్తటి పరుపు, దానిపైన మల్లెపువ్వు
లాంటి తెల్లటి దుప్పటీ, దానిమీద వాళ్ళి
ద్దరూ

అంతటి మనోహరమైన దృశ్యం
చూసేక నాకా సమయంలో కళ్ళెందుకని
పేలిపోలేదో అర్థంకాలేదు.

నాకీ రాత్రి నిద్రపట్టదు.

జ్యోతి

భూలోకంలో యమలోకం!




గదిలో చంద్రని నాతో వూహించుకుంటూ కళ్ళు మూసుకున్నాను

—మర్నాడు ఉదయం ఆలస్యంగా లేవడంచేత కాలేజీ డుమ్మా కొట్టేశాను.

మధ్యాహ్నం పన్నెండవుతుండగా తలుపు తట్టిన చప్పుడై తీశాను.

ఎదురుగా చంద్ర.

నా కళ్ళన్నేను నమ్మలేకపోయాను. చేతిలో స్టీల్ ప్లేటుంది ఆ ప్లేటులో ద్రాక్ష పళ్ళున్నాయి. లోపలికొచ్చి ప్లేటుని మోడా పైనపెట్టింది తను మంచంపైన కూర్చుంటూ—

"గదికి తాళం లేకపోయే సరికి అనుకున్నాను కాలేజీకిడుమ్మా కొట్టావని," అంది. నేను నవ్వేను. ఈజీచైర్లో కూలబడ్డాను.

"పళ్ళు తీసుకో," అంటూ దిండు పక్కగావున్న పత్రికని చేతిలోకి తీసుకు

"ఇందులో నీ కథేమన్నా వుందా?" అడిగింది.

"అవును. అన్నాను" అందుబాటులో వున్న ద్రాక్షని చేతివేళ్ళమధ్య పట్టికుంటూ.

చంద్ర నా ఉనికి మర్చిపోయింది దిండుని సరిచేసి మంచంపైన పడుకుని పత్రికని చదువుతోంది

నాకు మతిపోతోంది. ఇంకొన్ని రోజులు పోతే నన్ను ఎఱ్ఱగడ్డ పంపాల్సిందే. (ఎఱ్ఱగడ్డలో పిచ్చి ఆస్పత్రి వుంది.)

రాత్రి నేను చూసిన సుందర స్వప్నం నా కళ్ళముందు సజీవంగా కదులుతోంది. మనసు ధైర్యం చెయ్యమని ప్రోత్సహిస్తున్నా అచేతనంగా వుండిపోయాను.

చంద్ర నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ.
"ఛీ కథేం బాగోలేదు!" అంది.
నిజమే ఆడవాళ్ళకి ఆ కథ నచ్చదు. కారణంగా నేను రాసే కథలు ప్రేమకి బంధించినవే. అయినా కాస్త రాష్‌గా ంటాయి ఈ కథలో శృంగారం ంచి ఎక్కువగా రాశాను.
"రేపు వారు కాంపు వెళుతున్నారు!" ంది.
"కాంపా?"
"కలకత్తాకి కంపెనీ పనిమీద వెళుతు ్నరు. ప్లేన్లో టిక్కెట్టు రిజర్వుచేశారు!" ంది.
ఆ విమానం కూలిపోయి బసవరాజు చ్చిపోతే బాగుండును! అన్న భయంకర న వూహ కలిగింది.
"నీకు పేకాట వచ్చా?" అడిగింది.
"ఆ!"
"ఆడదామా?"
'ఆడుకోవటానికి పేకాట తప్ప మరే ంటా లేదా' అనుకొంటూ నే—
"ఉ," అన్నాను
"స్టేకెంత?"
"ఎంతైనా ఫర్లేదు. కానీ ప్రస్తుతం నా ్గర డబ్బులేవు. నేను ఓడిపోతే గాత్రం ఒడేస్తాను. మీరు ఓడిపోతే మాత్రం నాకు బ్బివ్వాలి!" అన్నాను.
చంద్ర కళ్ళు పెద్దవిచేసి చూసింది. ఆటు తర్వాత సున్నితంగా పెదవులు ఒంకర్లు తిరిగి పోయేలా నవ్వింది.
"గడుసువాడివే."
మరో పావుగంట తర్వాత చంద్ర వెళ్ళిపోయింది.

ఆడదాని మనసుని చదవడం కష్ట మంటారు కానీ నాకు పెద్దగా కష్టపడ నవసరం లేదనిపించింది. చంద్రకి నేనంటే ఇష్టం, అని గ్రహించాను
బసవరాజు గాడు పూరెళ్ళిపోతే చంద్రని చేరుకోడానికి పెద్దగా శ్రమ కూడా పడనవసరంలేదు.
అనుకున్నట్టుగానే బసవరాజు విమానంలో కలకత్తా చెక్కేశాడు.
ఆ సాయంత్రం చంద్ర చాలా చిరాకుగా వుంది.
"అలా వున్నారే."
"వార్లేకపోతే నాకు పొత్తిగా తోచి చావదు!" అంది 'అది నిజమైన సమాధానం కాదు. మనసులో వున్న కోరికని నా ముందు చెప్పుకోడానికి సిగ్గుపడి ఇలా డొంక తిరుగుడుగా వుంది 'కేసు' అనుకున్నాను.
"నీకేమన్నా పనుందా?" అడిగింది చంద్ర.
"ఏం చెయ్యాలో తోచక చచ్చిపోతున్నాను. మీరేం చెప్పినా చెయ్యడానికి రెడీగా వున్నాను," అన్నాను.
"థాంక్స్ ఏదన్నా సినిమా కెళదాం వస్తావా?" అంది.
"ఓ కే"
"నీకు మోటర్ సైకిలొచ్చా?"
"ఆహా!" నాక్కలగబోయే అదృష్టానికి దేవుడికి నిజంగా ఋణపడిపోతాను.
చంద్రని జావాపైన ఎక్కించుకుని థియేటర్‌కి వెళ్ళాను టిక్కెట్లు తనే తీసుకుంది. ఓ మూలగా కూర్చున్నాం.
చంద్రని ఇంత తేలిగ్గా ఇంతవరకూ

భూలోకంలో యమలోకం!




తీసుకు రాగలనని కలలో కూడా అనుకో లేదు బసవరాజుకి తెలిస్తే కుళ్ళి కుళ్ళి ఏడుస్తాడు, ముచ్చుగాడు. వాడి మోటార్ సైకిల్ నా ఆధీనంలో వుంది రోజూ వాడు డ్రైవ్ చేస్తుంటే వెనకెక్కి కూర్చునే చంద్ర ఈ రోజు నా పక్కన వుంది. నా చూపు తెరపైకి పోడంలేదు. చీకటిగా వున్న సినిమాహాల్లో చంద్రని సొంతం చేసుకోవాలనుంది

చంద్ర నా చెవిలో ఏదో చెప్పి నవ్వుతోంది.

మధ్య మధ్య చంద్ర ఒళ్ళు నాకు తగులుతోంది.

సినిమా చాలా త్వరగా అయిపోయింది.

చంద్ర నా చేతిపైన తన చేత్తో కొడుతూ అంది.

"ఈ పూట హోటల్‌కేం వెళతావు కానీ ఇంటికొచ్చేయ్."

ఇల్లుచేరాం. ఆ రాత్రి చంద్ర ఇంట్లో భోజనం చేశాను సిగరెట్ వెలిగించి కిటికీలోంచి చూస్తున్నాను.

చంద్ర డాబా పైకి వెళతోంది.

ఆహ్వానం వస్తుందేమోనని చాలా సేపు చూశాను అలాంటిదేమీ జరక్క పోవడంలో నాకు కోపం వచ్చింది

అంతలోనే అనుకున్నాను 'ఆడది అంత తేలిగ్గా బయటపడుతుందా' అయినా ఇంతకంటే విపులంగా ఎలా చెప్పగలదు భర్త వూర్లో లేడని తెలిపి కూడా, నేను చూస్తుండగా, వెన్నెల కుంభవృష్టిగ కురిసే రాత్రివేళ డాబా ఎక్కిందంటే అంతకంటే అర్థం ఏం కావాలి?

గది తలుపులు మూసి మెల్లగా డాబా మెట్లెక్కాను.

చంద్ర పరుపు పైన పడుకునుంది.

చప్పుడు కాకుండా నడిచేను. కళ్ళు మూసుకుని వుంది. ఊపిరి బరువుగా

్పందడంచేత ఆమె గుండెలు కదులు
న్నాయి. చంద్ర తలలోని సన్నజాజులు
ేసుని మత్తెక్కిస్తున్నాయి. మెల్లగా
'కాళ్ళపైన వంగి చంద్ర పెదవులపైన
ద్దుపెట్టుకున్నాను.

చంద్ర ఉలికిపడి లేచింది

"ఏమిటిది?" అన్నది.

"నేను చేసిందేమిటో తెలిసే ఏమిటని
సిగితే ఎలా చెప్పేది?"

"ఋణశేషం వుండకూడదట చంద్ర.
నసులో పెరిగిపోతున్న కోరికను తీర్చు
లేకపోతే ఋణ విముక్తులం కాలేం
నమధ్య ఈ ఋణాన్ని అట్టే కాలం
ిగిలిపోడం అంత మంచిదికాదు"అంటూ
ంద్ర భుజాలు గట్టిగా పట్టుకున్నాను
ంద్ర విసురుగా నన్ను తోసేసింది.

చంద్ర పద్ధతి నాకు బొత్తిగానచ్చలేదు.

"నీకేమన్నా మతిగానీ పోయిందా.
ఎవ్విలాంటి మనిషివనుకోలేదు," అంది.

తేలిగ్గా లొంగిపోతే థ్రిల్ వుండదని
ిలా బిహేవ్ చేస్తోంది.

"నన్నెలాంటి మనిషిగా భావిస్తున్నావో
ాకు తెలుసు చంద్ర-నేను అందగాడ్ని.
ిచయితని. కుర్రాడ్ని. అందవిహీనుడైన
ర్తతో నువ్వు సంసార సుఖాల్ని పొంద
ేక అనుక్షణం. బాధపడుతున్నావనికూడా
తెలుసు. చెప్పు. నీ కిష్టమైతే మనం ఈ
ూరునుంచి వెళ్ళిపోదాం." అన్నాను.

"స్టాపిట్!" చంద్ర అరిచింది.

నేనా గొంతులోని తీవ్రతకి కంగారు
పడ్డాను.

"మిష్టర్ రాంబాబు, నువ్వింత కుసం
స్కారి వనుకోలేదు. అయినా నేను
సుఖంగా లేనని నీతో చెప్పానా? నిన్ను
నా తమ్ముడి లాంటి వాడివని స్నేహం
చేశాను. అంతేకాని నీ అందచందాలని
చూసికాదు. నీకు తెలీదేమో రాంబాబూ,
మాది ప్రేమ పెళ్ళి. ఎవరొద్దన్నా, భయ
పడకుండా ఎదురించి చేసుకున్నారు. మగా
డికి కావల్సింది అందం కాదు. మనసు.
ఆత్మసౌందర్యం వుండాలి ఆ మనసు
ఆయనకుంది. హోదావుంది. డబ్బుంది.
నీలాంటి పదిమంది నొక్కసారే నేల
కరిపించి నన్ను కాపాడుకోగల కండ
బలం వుంది."

"చంద్ర." అన్నాను.

"మాట్లాడకు నాకు ఆవేశం ముంచు
కొస్తోంది. నీ మనసెంత పాపిష్టిదో తెలి
సిందా? పెళ్ళయిన ఆడదాన్ని కోరడం
కంటే ఈ ప్రపంచంలో మరో పాపం
వుందా? కథలు రాస్తావ్ ఎందుకు? ఏడవ
డానికి-వెళ్ళు. ఇంకెప్పుడూ నాక్కనిపిం
చకు. ఈ విషయం ఆయనకి తెలుస్తే
నిన్నా మామిడిచెట్టుకి ఎరువుగా తవ్వి
పాతేస్తారు." అంది.

నాకు తల కొట్టేసినట్టయింది.

"సిగ్గుపడుతున్నాను,క్షమించు చంద్ర"
అన్నాను.

చంద్ర నాకేసి అసహ్యంగా చూసింది.

"సిగ్గుపడ్డంకాదు. భయపడ్డంనేర్చుకో"
అంటూ విసవిస నడుస్తూ మెట్లుదిగి వెళ్ళి
పోయింది చంద్ర.

నాకు మెట్లు దిగాలంటే భయంవేసింది.
అక్కడేవున్న పరుపుమీద చతికిల బడి
పోయాను.

పరుపుపైన పడివున్న చంద్ర తాలూక
సన్న జాజులు నన్ను పరిహాసిస్తున్నట్టుగా
ఫీలయ్యాను.

జ్యోతి